News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :66 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 21, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఏం తక్కువ చేసింది నీకు పార్టీ

## జీవన్ రెడ్డిపై నిప్పులు చెరిగిన సీఎం

- జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు: రేవంత్ రెడ్డి
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం
- పాపాల భైరవుడు అధికారంలోకి రావాలని జీవన్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం
- 14 సార్లు బీఫామ్ ఇస్తే మోసం చేసి వెళ్లారని ఆగ్రహం



జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభా వేదిక నుంచి ఆయన రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ, "ప్రజా పాలన పోవాలి, పాపాల భైరవుడు అధికారంలోకి రావాలి" అని ఒక పెద్దమనిషి అంటున్నారని, ఫామ్ హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలని ప్రశ్నించారు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెండా మోస్తే అధికారంలోకి వచ్చామని, మరి పాపాల భైరవుడు అధికారంలోకి ఎందుకు రావాలో పార్టీ మారుతున్న పెద్ద మనిషి చెప్పాలని అన్నారు.
నాలుగు దశాబ్దాలకు పైగా పార్టీలో ఉండి, తన కుటుంబానికి ఎన్నో పదవులు తీసుకున్నారని జీవన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 14సార్లు బీఫామ్ ఇస్తే ఇప్పుడు మోసం చేసి వెళ్లిపోయారని విమర్శించారు. ఓడిపోయినప్పటికీ ఎన్నోసార్లు పదవులు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆయనను గౌరవించిందని అన్నారు. ఏడాది పాటు పదవి లేకపోయేసరికి జీవన్ రెడ్డి కార్యకర్తల గుండెలమీద తన్ని శత్రువు పంచన చేరారని మండిపడ్డారు. ఈ ప్రజాప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు పిలుపునిస్తున్నారో చెప్పాలని నిలదీశారు. ఒక వ్యక్తికి పదవి రాకుంటే ప్రభుత్వం పోవాలా అని మండిపడ్డారు. నేరెళ్లలో ఇసుక లారీలతో తొక్కించినందుకు, వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయాన్ని కూల్చినందుకు, కుటుంబంలో అందరూ ఫామ్ హౌస్ కట్టుకున్నందుకు, పేదలు కట్టుకోవడానికి ఉపయోగపడని బతుకమ్మ చీరలు పంచినందుకు పాపాల భైరవుడు మళ్లీ అధికారంలోకి రావాలా అని నిలదీశారు. "కేసీఆర్, నీకు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటాను. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో, నేనే తేల్చుకుందాం" అని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ పోతున్నామని అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికీ రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

## రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని నస్తూర్?పల్లిలో రైతుల సమక్షంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రైతు భరోసా నిధులను విడుదల చేయడం గమనార్హం. రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 45,11,947 మంది రైతులకు సాయం అందనుంది. ఇందుకోసం దాదాపు రూ.5,653 కోట్లను నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం మొత్తం 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందిస్తోంది. ఎకరానికి సంవత్సరానికి రూ.12వేల చొప్పున, యాసంగి సీజన్‌కు రూ.6వేల చొప్పున నిధులు విడుదల చేస్తోంది. ఇప్పటికే గత నెల 23న తొలి విడతలో 68,89,955 మంది రైతులకు చెందిన 57,44,907 ఎకరాల భూమికి గాను రూ.3,446.94 కోట్లు విడుదల చేశారు. మొదటి విడతలో ప్రతి రైతుకు ఒక ఎకరం వరకు పెట్టుబడి సాయం అందించారు. రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులు ఉండగా, విడతల వారీగా అందరికీ సాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

## అధికారంలోకి రాగానే మొదటి సంతకంతోనే

# హైడ్రాను ఎత్తిపడేస్తా



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన హైడ్రాపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మొదటి సంతకంతోనే హైడ్రాను ఎత్తి చెరువులో పడేస్తామని ప్రకటించారు. పేద ప్రజల జీవితాలు ఆగం చేసేందుకు బోడిగుండా హైడ్రాను తీసుకొచ్చి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం (ఏప్రిల్ 20) జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల జీవితాలు ఆగమయ్యాయని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా దోపిడీ, గుండాగిరి, అరాచకమేనని ధ్వజమెత్తారు. అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా పక్కదారి పట్టిందని.. యాదవులకు గొర్రెలు లేవు, మత్స్యకారులకు చేపలు లేవని విమర్శించారు. కులవృత్తులకు ఏ పథకాలు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాలక్ష్మీ కింద రూ.2500 లేవు.. స్కూటీలు కూడా ఎవరికీ రాలేదన్నారు.
" గతంలో తెలంగాణ అనే పదం పలకడానికే భయపడే రోజులు.. తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు.. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారు.. పాలమూరు వంటి జిల్లాలో 90 శాతం వలసలే.. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, బాధ కలిగేవి.. మూలిగే నక్కపై తాటిపండులా చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారు.. కరెంట్ ఛార్జీలు తగ్గించాలని నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారు.. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమానికి వచ్చా.
కేసీఆర్ రాక ముందు రాష్ట్రంలో కరెంట్ సరిగా ఉండేదా?.. మేం వచ్చాక 24 గంటల కరెంట్ ఇచ్చాం.. మరి ఇప్పుడు ఏమైంది..? ఈ దుర్మార్గులు గెలిస్తే రైతు బంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని చెప్పా.. నేను చెప్పినట్టే జరిగిందా? లేదా..?.. ఒకేసారి వెయ్యాల్సిన రైతు బంధును.. ఎకరానికి ఒకసారి వేస్తున్నారు." అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొద్దున లేస్తే కేసీఆర్ చావాలని మాట్లాడుతున్నారు.. ఆయన వెయ్యి జన్మలు ఎత్తినా నేను చావను.. ఇక్కడ దరిద్రం పోయే దాకా.. అన్ని వర్గాల ప్రజలు బాగుపడే వరకు సేవ చేస్తానని అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి...
# కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్

- జగిత్యాల బహిరంగ సభలో కారు ఎక్కిన జీవన్ రెడ్డి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శ
- కేసీఆర్ వస్తున్నారనే మేడిగడ్డకు రేవంత్ రెడ్డి వచ్చారని ఆగ్రహం



జగిత్యాల మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 40 మంది తన ముఖ్య అనుచరులతో కలిసి ఆయన 'కారు' ఎక్కారు. ఈ సభకు జగిత్యాల నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ అసలు గతంలో ఇచ్చిన వాటిని కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ఈరోజు జగిత్యాలకు వస్తున్నారని తెలిసి, నిన్నటి వరకు నిద్రపోయిన రేవంత్ రెడ్డి ఈరోజు మేడిగడ్డకు వచ్చారని విమర్శించారు.ఎస్ఎల్‌బీసీ నిర్మాణ దశలో కుంగిపోతే 8 మంది కార్మికుల శవాలను కూడా వెలికి తీయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డలో
రెండు పిల్లర్లు కూలినందుకు ఎంతో రాద్ధాంతం చేశారని, మరి దానిని ఎందుకు బాగు చేయలేదని ప్రశ్నించారు. "నేను ఏదో ఆశించి ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరలేదు" అని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని, పీడ విరగడ కావాలని, నాయకత్వ మార్పు కావాలని తాను పార్టీ మారానని చెప్పారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అన్నీ చూశానని అన్నారు.

# తరుగు పేరుతో రైతులను దోచుకుంటే సహించేది లేదు



వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హుజురాబాద్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మండిపడ్డారు. ముఖ్యంగా 'తరుగు' పేరుతో క్వింటాల్‌కు కిలోల చొప్పున కోతలు విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.
"రైతు కన్నీరు పెడితే రాజ్యం బాగుండదు" అని వ్యాఖ్యానించిన ఆయన, ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలు, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని, విక్రయించిన ధాన్యానికి నగదు సకాలంలో రైతుల ఖాతాల్లో జమ కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, భారీ సంఖ్యలో రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు

# అంధకారంలో ఉంది



బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిప్పులు చెరిగారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు వ్యవస్థలను దోచుకుని రాష్ట్రాన్ని రావణకాష్ఠంగా మార్చారని ఆరోపించారు. హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉందని, అందుకే ఏం చేయాలో దిక్కుతోచక పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. "హరీశ్ రావు ప్రస్తుతం మానసిక వేదనతో బాధపడుతున్నారు. గతంలో ఆయనకు జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాల వల్లే ఆయన స్థితి ఇలా తయారైంది" అంటూ తుమ్మల వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడం హరీశ్ రావుకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.సీతారామ సాగర్ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే హక్కు లేదని తుమ్మల అన్నారు. ఈ ప్రాజెక్టు తన రాజకీయ ఆకాంక్ష అని, దీనిని పూర్తి చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేంద్ర అనుమతులు లేకుండా రూ. 8 వేల కోట్లు ఖర్చు చేసిందని, కేవలం కమీషన్ల కోసమే లోపభూయిష్టమైన డిజైన్లతో పనులు చేపట్టారని ఆరోపించారు. హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా పూర్తి చేయలేని స్థితిలో బీఆర్ఎస్ పాలన సాగిందని మండిపడ్డారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వంద కోట్లు వెచ్చించి గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించామని, సత్తుపల్లి టన్నెల్ కోసం మరో రూ. 1,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు. ప్రజలు బుద్ధి చెప్పి అధికారం నుంచి దూరం చేసినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా అహంకారం తగ్గలేదని తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కలెక్టరేట్ లో సెంట్రల్ రికార్డ్ రూమ్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంట్రల్ రికార్డ్ రూమ్' ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయమునకు చెందిన పాత రికార్డులను ఒకే చోట భద్రపరచడం, రికార్డుల ప్రక్షాళన చేయడం, అలాగే డిజిటలైజేషన్ ద్వారా రికార్డులను సులభంగా గుర్తించి వినియోగించుకునేలా ఆధునిక సదుపాయాలను ఈ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సెంట్రల్ రికార్డ్ రూమ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అవసరమైన పత్రాలను వేగంగా అందుబాటులోకి తేవడం, పాత రికార్డుల భద్రతను నిర్ధారించడం మరియు డిజిటల్ విధానాల ద్వారా పారదర్శకతను పెంపొందించడం అని కలెక్టర్ తెలిపారు. రికార్డుల డిజిటలైజేషన్ వల్ల సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు, భవిష్యత్‌లో ఈ–ఆఫీస్ విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ సూపరెంటెంట్లు , ఎలక్షన్ సూపరెంటెంట్ రంగ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కొండపల్లి ఉత్సవాలు

**కొండపల్లి:** : కొండపల్లి బొమ్మల పండుగ ఉత్సవాలు రెండోరోజు సందడిగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, సాంస్కృతిక మరియు సృజనాత్మక శాఖ చైర్మన్ తేజస్విని పొడపాటి పాల్గొని ఉత్సవాలను సందర్శించారు. కళాకారులతో కలిసి ప్రత్యేకంగా నిర్వహించిన కొండపల్లి కార్నివాల్ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఈ పండుగను మరింత వైభవంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కొండపల్లి బొమ్మల పండుగకు విశేష స్పందన లభిస్తోందని, దీన్ని ప్రపంచ వారసత్వ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ ఉత్సవం కళాకారుల

ప్రతిభకు వేదికగా నిలుస్తోందని, పర్యాటకులను ఆకర్షించేలా ప్రతి ఏడాది మరింత మెరుగ్గా నిర్వహిస్తామని వెల్లడించారు.లిఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి శని, ఆదివారాల్లో కొండపల్లి కోట ట్రెక్కింగ్ను హాబీగా మార్చుకోవాలని ప్రజలకు సూచించారు. ట్రెక్కింగ్ అనంతరం స్థానిక కళారూపాలను చూసి ఆదరించాలని పిలుపునిచ్చారు.

## సత్తెనపల్లిలో నర్సు ఆత్మహత్య

**సత్తెనపల్లి:** : సత్తెనపల్లిలోని వావిలాల నగర్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి నర్సు బలవన్మరణానికి పాల్పడ్డారు. గోవర్థిని (40) ఆదివారం అర్ధరాత్రి తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికంగా ఓ ఆర్‌ఎంపి ఆస్పత్రిలో పనిచేస్తున్న ఆమె మృతి కాలనీలో కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఆస్పత్రిలో గొడవ జరిగిందని, డాక్టర్ కొట్టారని ఆమె కొడుకు ఆరోపిస్తున్నారు.

## గచ్చిబౌలిలో అగ్నిప్రమాదం..

**సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్‌తో 15 బైకులు దగ్ధం.!**

**హైదరాబాద్:** : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న టిఎన్జీవో కాలనీలో సోమవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినప్పటికీ, ప్రాణనష్టం తప్పింది.
ప్రాథమిక సమాచారం ప్రకారం, అపార్ట్‌మెంట్ సెల్లార్ లోని ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు మొదలయ్యాయి. సెల్లార్‌లో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలకు ఈ మంటలు వేగంగా అంటుకున్నాయి. నిమిషాల వ్యవధిలోనే అపార్ట్మెంట్ అంతా దట్టమైన నల్లటి పొగకమ్మేసింది. పొగ కారణంగా పై అంతస్తుల్లో ఉన్న నివాసితులు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అయ్యారు.ఈ అగ్నిప్రమాద ఘటనలో సెల్లార్ లో పార్క్ చేసిన సుమారు 15 ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. పొగ పీల్చడం వల్ల అపార్ట్మెంట్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. సమాచారం అందిన వెంటనే గచ్చిబౌలి ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అపార్ట్మెంట్ లోపల చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు.నిచ్చెనల సాయంతో పై అంతస్తుల నుంచి బాధితులను సురక్షితంగా కిందకు దించారు. అగ్నిమాపక యంత్రాలతో నీటిని చల్లి మంటలు ఇతర ఇళ్లకు వ్యాపించకుండా అదుపు చేశారు. ఎలాంటి ప్రాణనష్టంజరగకపోవడంతో అటు అపార్ట్‌మెంట్ వాసులు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆస్తి నష్టంపై అంచనా వేస్తున్నారు.

## కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండరు

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్:** : లిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్ధిని ఆపే నాథుడే ఉండర ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ అతి త్వరలో గల్లీగల్లీలో గుంతలు పడ్డ రోడ్ల స్థానంలో నూతన రోడ్ల పనులు ప్రారంభిస్తాం. కరీంనగర్ చెరువులను మినీ పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం మురుగు నీరు చెరువుల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి.మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి కరీంనగర్ చెరువుల సుందరీకరణ పనులకు శంకుస్థాపన.మూడు చెరువుల పునరుజ్జీవానికి రూ.5.82 కోట్లు విడుదల.పనులు పూర్తయితే అందంగా మారనున్న చెరువులు రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తే కరీంనగర్ లో అభివృద్ధిని అడ్డుకునే నాథుడే ఉండబోరని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. ఇకపై గల్లీ గల్లీలో గుంతలు పడ్డ రోడ్లపై దృష్టి సారించామన్నారు. అతి త్వరలోనే గల్లీల్లో నూతన రోడ్లను నిర్మిస్తామని వెల్లడించారు. కరీంనగర్ లోని కొత్తపల్లి, తీగలగుట్టపల్లి, రేకుర్తి చెరువులను అమ్రుత్ నిధులతో పునరుద్దరించి మినీ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, కార్పొరేటర్ జయశ్రీ, పలువురు బీజేపీ కార్పొరేటర్లతో కలిసి తీగలగుట్టపల్లి, కొత్తపల్లి చెరువుల పునరుద్దరణ పనులకు కేంద్ర మంత్రి బండి సజయ్ శంకుస్థాపన చేశారు. ఆయా చెరువుల చుట్టూ అధికారులు, మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి కలియ తిరిగారు.
అమ్రుత్ 2 కింద విడుదలైన కేంద్ర నిధులతో చేపట్టబోయే పనులపై ఆరా తీశారు.
అభివృద్దిలో కరీంనగర్ దూసుకుపోతోంది. కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే మెయిన్ రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. ప్రస్తుత కార్పొరేషన్ పాలకవర్గమంతా రాజకీయాలకు అతీతంగా గల్లీలో ఉన్న రోడ్లను నిర్మించాలని నిర్ణయించింది. రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా పని చేస్తుండటం సంతోషంగా ఉంది. ఇదే విధంగా పార్టీలకు, రాజకీయాలు అతీతంగా కలిసి కట్టుగా పనిచేస్తే కరీంనగర్ అభివృద్దిని ఆపే నాథుడే ఉండరు. కేంద్రం నుండి నిధులు తీసుకొస్తాం. రాష్ట్రం నుండి నిధులు రాబడతాం. తిరుగులేని అభివృద్ధి సాధిస్తాం. అభివృద్దిలో కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

# అన్ని ఫ్రీ... కానీ చదువు ఎక్కడ ?

## ఇంజనీరింగ్ కాలేజీలో షాకింగ్ వాస్తవాలు



**హైదరాబాద్** : భద్రాద్రి జిల్లా పరిసర ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీపై సంచలన ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. "అన్ని ఫ్రీ" అంటూ విద్యార్థులను ఆకర్షిస్తున్న ఈ కాలేజీలో నాణ్యమైన బోధన, కనీస సదుపాయాలు లేవని విద్యార్థులు, స్థానికులు చెబుతున్నారు. కాలేజీలో సుమారు 60 శాతం ఫ్యాకల్టీ "వేలిముద్ర ఫ్యాకల్టీ"గా మాత్రమే ఉన్నారని, వాస్తవానికి వారు తరగతులకు హాజరుకాకుండా కేవలం పేరుకు మాత్రమే చూపిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
ఇంకా ఆర్థిక అక్రమాల ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. కాలేజీ నిర్వాహకులు కొంతమందిని ఫ్యాకల్టీగా చూపించి, వారికి నెలకు 30--40 వేల జీతం అకౌంట్లలో జమ చేస్తున్నట్లు రికార్డులు సృష్టిస్తారు. అనంతరం ఆ డబ్బును తిరిగి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ "ఫ్యాకల్టీ"లు కాలేజీకి రావాల్సిన అవసరం లేకుండా, వారి ఇళ్ల దగ్గరే హాజరు నమోదు చేసే విధానం అమలు చేస్తున్నారని తెలుస్తోంది. అంతేకాదు, బయోమెట్రిక్ మెషీన్‌ను కాలేజీ నిర్వాహకులే ఇంటింటికీ తీసుకెళ్లి వేలిముద్రలు తీసుకుంటూ అటెండెన్స్ నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. దీనికోసం ఒక్కొక్కరికి 4,500 నుంచి 5,000 వరకు చెల్లిస్తున్నట్లు సమాచారం. అధికారుల తనిఖీలు ఉంటే మాత్రం అందరినీ కాలేజీకి పిలిపించి పరిస్థితిని సర్దిచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. విద్యా ప్రమాణాలు కూడా తీవ్రంగా పడిపోయినట్లు తెలుస్తోంది. ల్యాబ్‌లలో అవసరమైన పరికరాలు లేవని, ఉన్న
కంప్యూటర్లు కూడా పని చేయవని విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీలో ఎక్కువమంది ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులే కావడంతో, ఫీజుల భారం లేకపోవడం వల్ల చదువుపై ఆసక్తి తగ్గిందని, హాజరు
విషయంలో కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఇక మౌలిక సదుపాయాల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలేజీలోని టాయిలెట్ల దుస్థితిపై ఫిర్యాదు చేసిన ఓ విద్యార్థిని లక్ష్యంగా చేసుకుని కొంతమంది ఉపాధ్యాయులు వేధింపులకు గురి చేసిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన కాలేజీలో
ఉన్న వాస్తవ పరిస్థితులను బట్టబయలు చేస్తోందని విద్యార్థులు అంటున్నారు. బయటకు మాత్రం "గ్రేడ్లు, ఫలితాలు" పేరుతో గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా, లోపల చదువు, క్రమశిక్షణ పూర్తిగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఎయిర్ పోర్టే కాదు..ఎయిర్ ఫోర్స్ స్టేషన్ మారనున్న అదిలాబాద్ రూపురేఖలు

**అదిలాబాద్, ఏప్రిల్ 20,** :
ఆదిలాబాద్ జిల్లాపై కేంద్రం రక్షణశాఖ దృష్టి పెట్టింది. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. అయితే ఇప్పుడు ఎయిర్‌పోర్ట్ మాత్రమే కాదు.. రక్షణశాఖకు చెందిన ఎయిర్ ఫోర్స్ స్టేషన్ రాబోతోంది. తెలంగాణ సరిహద్దుల్లో వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి కేంద్రం నిర్ణయించింది. దానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. తెలంగాణలో హైదరాబాద్ తప్ప మరెక్కడా విమానాశ్రయాలు లేవు. ద్వితీయ శ్రేణి నగరాల్లో ఎయిర్‌పోర్టులు అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయాలని సివిల్ ఏవియేషన్, తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించాయి.ఆదిలాబాద్‌లో ఎప్పటి నుంచో రక్షణశాఖ ఆధ్వర్యంలో ఉన్న 369 ఎకరాల భూమికి మరో 430 ఎకరాలు జతచేస్తూ కిందటేడాది నవంబర్‌లో జీవో కూడా ఇచ్చారు. అయితే ఇప్పుడు కేవలం ఎయిర్‌పోర్ట్ మాత్రమే కాకుండా దానికి అనుబంధంగా ఓ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నిర్మించాలన్న ప్రతిపాదన వచ్చింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ దీనిని ఓకే చేయడంతో ఇప్పుడు మరింత భూమిని సేకరించనున్నారు. మొత్తం 1500ఎకరాలు అవసరం అవుతుందని భావిస్తున్నారు. ఆదిలాబాద్‌లో ఎయిర్‌ఫోర్స్
స్టేషన్ ఏర్పాటు చేసే
ప్రక్రియ ఊపందుకుంది. శనివారం ఎయిర్ ఫోర్స్ కెప్టెన్లు జేపీ సభర్వాల్. హెచ్.కే హెగ్డే, వింగ్ కమాండర్ రాజీవ్ నేతృత్వంలో పదిమంది రక్షణ, వాయు, విమాన సాధికారసంస్థ అధికారుల బృందం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఇన్చార్జి కలెక్టర్ యువరాజ్ మర్మాట్లతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేసారు.ఆదిలాబాద్ ను అనుకోని ఉన్న అక్కడి అనుకుంట, బంగారుగూడ సమీపంలో రెండు వాగులు, ఆ ప్రాంతం మీదుగానే వెళ్లే హైటెన్షన్ విద్యుత్ తీగలను కూడా అధికారుల బృందం పరిశీలించింది వాటిని తొలగించటమా.. అలాగే ఉంచటమా అనే విషయం అదికారుల బృందం స్పష్టంగా వెల్లడించనప్పటికీ ప్రభుత్వానికి సమర్పించే నివేదికలో దీన్ని ప్రస్తావించే అవకాశం ఉందనీ, అదనంగా భూ సేకరణ కోసం అధికార యంత్రాంగం నిషానీ ఘాట్, అంకోలి, తంతోలి శివారుతోపాటు మూతపడిన ప్రభుత్వ సిమెంటు పరిశ్రమ(సీసీఐ) భూములను సైతం అధికారుల బృందం పరిశీలించింది. ఇందులో ఏ ప్రాంతం అనుకూలమనేది కీలకంగా మారింది. ఇప్పటివరకైతే కాలనీలు, నిర్మాణాలు తొలగించకుండానే 430.30 ఎకరాలు సేకరించేలా జిల్లా యంత్రాంగం సర్వే చేసి, ప్రభుత్వానికి నివేదించింది. ఇప్పుడు ఈ భూములతో పాటు అదనంగా మరో 800 సేకరించాల్సి ఉన్నందున ఏ ప్రాంతం అనుకూలమనేది
తెరమీదకు వస్తోంది. జజ× భూములు ప్రభుత్వానికే బదలాయింపు చేస్తే ఎలా ఉంటుందనే ప్రతిపాదన కూడా ఉంది.ఆదిలాబాద్ రక్షణపరంగా వ్యూహాత్మక ప్రాంతంగా గుర్తించే రక్షణశాఖ చాలా కాలం క్రితం అక్కడ భూములు తీసుకుంది. దక్షణ– ఉత్తర భారతాలను కలిపే జంక్షన్‌లో ఉండటం.. తీర ప్రాంతానికి దూరంగా అటవీ ప్రాంతాల మధ్య ఉండటం వల్ల ఆదిలాబాద్‌కు ప్రాధాన్యత ఉంది. ప్రస్తుతం తెలంగాణలోని
హైదరాబాద్‌లోని బేగంపేట్, హకీంపేట్ ఎయిర్‌స్టేషన్లతో పాటు.. దుండిగల్ ట్రైనింగ్ అకాడమి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని సూర్యలంక బీచ్ వద్ద ఓ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ ఉంది. రక్షణపరంగా అవసరమైన కొన్ని యుద్ధవిమానాలను ఇక్కడ మొహరిస్తారు. ఆదిలాబాద్ కు సివిల్ విమానాలు తక్కువగానే వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కువ శాతం రక్షణశాఖనే ఈ రన్‌వేను ఉపయోగిస్తుంది. ఎయిర్‌ఫోర్స్ యూనిట్ వస్తుంది ఓ టౌన్ షిప్, ట్రైనింగ్ సెంటర్ వంటివి వస్తాయి. కాబట్టి మరో 800 ఎకరాలు కావాలంటున్నారు. మొత్తం మీద దాదాపు 1500 ఎకరాలు కావలసివస్తోంది. ఆదిలాబాద్‌లో విమానాశ్రయ నిర్మాణ పనులను ఎయిర్‌పోర్ట్ అథారిటీ చేపడుతుంది. అయితే ఆపరేషన్స్ రక్షణ శాఖ నిర్వహించే అవకాశం ఉంది. ప్రస్తుతం వైజాగ్ ఎయిర్‌పోర్ట్ అలాగే పనిచేస్తోంది.

## రోజుకు 11 వేల ట్యాంకర్లు....

**హైదరాబాద్, ఏప్రిల్ 20,** :
హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై ౘ సీవరేజ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి బోర్డ్ వేసవి కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు. నగరవ్యాప్తంగా సమర్థవంతమైన సరఫరా నిర్వహణను నిర్ధారిస్తూ, నీటి కొరత, లో ప్రెజర్ సంబంధించిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.సీనియర్ అధికారులతో జరిపిన సమీక్షలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గత సంవత్సరాల మాదిరిగానే, వేసవి కాలానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చాలా ముందుగానే పూర్తి చేశామని తెలిపారు. గత నాలుగేళ్ల విశ్లేషణ ప్రకారం ట్యాంకర్ల డిమాండ్ గణనీయంగా పెరిగిందని, జనవరి 2021లో సుమారు 52,000గా ఉన్న డిమాండ్ 2026 నాటికి దాదాపు 1.08 లక్షలకు చేరిందని, ముఖ్యంగా మార్చి నెలలో ఈ డిమాండ్ మూడు రెట్లు పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ పెరుగుదల ఉన్నప్పటికీ, గత ఏడాదితో పోలిస్తే మొత్తం పరిస్థితి అదుపులోనే ఉంది. నగరంలో దాదాపు 80 శాతం ప్రాంతానికి ట్యాంకర్ల అవసరం లేకుండా పైపుల ద్వారా నీటి సరఫరా క్రమం తప్పకుండా అందుతుండగా, సుమారు 20 శాతం ప్రాంతాలలో అధిక డిమాండ్ కనిపిస్తోంది. భూగర్భ జలమట్టాలు పడిపోవడం, ఎత్తైన భవనాలు వేగంగా పెరగడం వల్ల ఎస్ఆర్ నగర్, జూబ్లీ హిల్స్, మాదాపూర్,గచ్చిబౌలి, కూకట్‌పల్లి వంటి ప్రాంతాల్లోని నివాసితులు ట్యాంకర్లపై ఎక్కువగా ఆధారపడుతున్నారు.ప్రస్తుతం, ప్రతిరోజూ సుమారు 11,000 ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి, ఇందులో 80--90%
డిమాండ్ కొన్ని ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉంది. మొత్తం 14 లక్షల నీటి కనెక్షన్లలో, దాదాపు 48,000 మంది వినియోగదారులు ట్యాంకర్ సేవలపై ఆధారపడి ఉన్నారు. ఈ చిన్న వర్గమే అసమానంగాఅధిక సంఖ్యలో బుకింగ్‌లను కలిగి ఉంది. హైదరాబాద్‌కు రోజువారీ నీటి సరఫరా 560--570 మీాణ వద్ద స్థిరంగా ఉంది. సరఫరా కొరత కంటే ఎక్కువగా భూగర్భ జలాలు తగ్గిపోవడమే ప్రధానఆందోళన అని శ్రీ రెడ్డి అన్నారు. దీనిని పరిష్కరించడానికి, ట్రాన్స్‌మిషన్ లైన్లను నిశితంగా పర్యవేక్షిస్తూనే, డిమాండ్‌ను బట్టి మూడు షిఫ్టులలో 90 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినడుపుతున్నారు.నీటి వృథా ఉదంతాలను నివేదించేలా పౌరులను ప్రోత్సహించడానికి, అధికంగా నీటిని తోడటం, వాహనాలు కడగడం, త్రాగునీటి దుర్వినియోగం వంటి దుర్వినియోగాన్ని అరికట్టడానికి'పానీ యాప్'ను విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. ఈ అమలుకు సహకరించడంలో వాలంటీర్లను కూడా భాగస్వాములను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.భూగర్భ జలాలు పెంచడానికి వర్షపు నీటి
నిల్వ గుంతల నిర్మాణం ప్రాముఖ్యతను అధికారులు నొక్కి చెబుతున్నారు, ట్యాంకర్లపై ఆధారపడిన ప్రాంతాలలో వీటిని తప్పనిసరి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గృహాలలో ఇప్పటికే వేలాది ఇలాంటినిర్మాణాలు పూర్తయ్యాయి, మరియు బహిరంగ ప్రదేశాలలో వర్షపు నీటి సేకరణను విస్తరించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి.రాబోయే 45 రోజులు కీలకమైనవని అభివర్ణిస్తూ, లీకులను సరిచేయడం,షవర్ వాడకాన్ని తగ్గించడం, అనవసర వినియోగాన్ని నివారించడం వంటి సాధారణ చర్యలను పాటించడం ద్వారా కనీసం 20 శాతం నీటిని పొదుపు చేయాలని అశోక్ రెడ్డి పౌరులను కోరారు. నగరానికిగోదావరి నది నీటిని తీసుకువచ్చే పనులు వేగంగా పురోగమిస్తున్నాయని, వచ్చే ఏడాది నాటికి సరఫరాను పెంచే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

## ముష్టికుంట్ల రైతుల ఆందోళన -- మొక్కజొన్న కొనుగోలు కేంద్రం కోసం రోడ్డుపై బైఠాయింపు



**సి కే న్యూస్ మధిర :**బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన రైతులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

రైతులు మాట్లాడుతూ, ఈ సీజన్‌లో పెద్ద ఎత్తున మొక్కజొన్న పంట పండించినప్పటికీ, సరైన కొనుగోలు కేంద్రం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు పంటను కొనుగోలు చేస్తుండటంతో నష్టాలు చవిచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

మొక్కజొన్నను దూర ప్రాంతాలకు తరలించాల్సి రావడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి మరింత నష్టపోతున్నామని రైతులు పేర్కొన్నారు. అందుకే తమ గ్రామంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించడంతో రాకపోకలకు అంతరాయం... కలిగింది.

## దౌర్జన్యంగా 8 ఎకరాలకు ఉన్న చుట్టూ ప్రహరీ కడియలను, పైపులైను,డ్రిప్పు, ఫిల్టర్ సిస్టంను, పగులకొట్టిదాడి చేసినారు.

- వెంటనే చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అధికారులకు విన్నపం.
- కొమ్మిడి రాంరెడ్డి తండ్రి సత్తిరెడ్డి పులిగిల్ల గ్రామం.










**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 20.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న పులిగిల్ల గ్రామానికి చెందిన కొమ్మిడి రాంరెడ్డి సన్నాఫ్ సత్తిరెడ్డి, మీడియా ద్వారా మాట్లాడుతూ నేను గతంలో 8 ఎకరాలు భూమి సర్వే నెంబరు 131 మరియు 111 మరియు 112 లో ఉన్న భూమిని మార్కెట్ దరకు కొన్నను,పెద్దల సమక్షంలో ఎనిమిది ఎకరాలు అమ్మినవారికి పూర్తిగా డబ్బులు చెల్లించి నేను నా పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాను, దాంట్లో తోట ఏర్పాటు చేసుకున్నాను, నిన్న రాత్రి గ్రామంలోని కొందరు వ్యక్తులు దౌర్జన్యం చేసి తోట చుట్టూ ఉన్న కడీలను , తోటలో ఉన్న, పైపు లైను పగలగొట్టి, డ్రిప్పు సిస్టము పగలగొట్టి, 200 కడీలు విరగొట్టడం జరిగింది,గతంలో కూడా నాపై దౌర్జన్యం చేసినారు, పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టినాను,పెద్దల సమక్షంలో నిన్న పంచాయతీ మాట్లాడదామన్నారు, నా తరపున పెద్దలు, వాళ్ళ తరపున గ్రామ పెద్దలు, కూర్చున్నారు కానీ ఏమీ మాట్లాడలేదు, రాత్రి ఇలా ఫోటో పైన దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసం, నేను అక్కడ ఉంటే నన్ను చంపేవారు,నాకు ప్రాణభయం, ఉన్నది నన్ను కాపాడాలి జిల్లా కలెక్టర్ కు, ఎమ్మార్వో కు వలిగొండ ఎస్ఐకి విన్నవించుకుంటున్నాను, పరిశీలించి దర్యాప్తు చేసి నాకు న్యాయం చేయాలని మీడియా ద్వారా కోరుతూ కొమ్మిడి రామ్ రెడ్డి తండ్రి పేరు సత్తిరెడ్డి, మాట్లాడినారు. అనుమానం ఉన్న కొందరి పేర్లను కూడా ఆయన మీడియా ద్వారా తెలిపినారు,

## నాగిలిగొండ లోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ

మండల పరిధిలో నీ నాగిలిగొండ గ్రామంలో ఎఎంతీట చెక్కులను పంపిణీ చేసిన గ్రామ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణ గ్రామ మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి మరియు పంది మురళీకృష్ణ వార్డ్ నెంబర్లు పామర్తి రామకృష్ణ చాట్ల నాగరాజు,గడ్డం రామారావు కిసాన్ సెల్ అధ్యక్షుడు మద్దినేని లక్ష్మయ్య, కొనకంచి నరసింహారావు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గా సిఫార్సు మేరకు వివిధ ఆసుపత్రిలో వైద్య ఖర్చుల నిమిత్తం నాగిలిగొండ గ్రామానికి చెందిన ఆరుగురికి 2 లక్షల 47,500 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైనవి లబ్ధిదారుల వివరాలు.

1) గండు రోశయ్య 60 వేల రూపాయలు
2) ఏపూరి లక్ష్మి 60 వేల రూపాయలు
3) పులి వెంకటేశ్వర్లు 42,500
4) జమ్మల సురేందర్ రెడ్డి 37,500
5) ఆదూరి పుల్లయ్య 25 000
6) కనగంటి సైదులు 22,500

నిరుపేద కుటుంబాలైన వీరు తరపున ప్రత్యేక మంజూరు చేపించిన ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి లబ్ధిదారులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసినారు

.

# ఏన్కూర్‌లో ఇంధన సంక్షోభం

- రెండు రోజులుగా బంకులు వెలవెల
- పెట్రోల్ లేక అల్లాడుతున్న వాహనదారులు





**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఏప్రిల్ 20 2026:** ఏన్కూర్ మండల కేంద్రంలో పెట్రోల్ కొరత తీవ్రంగా నెలకొని వాహనదారులను ఆందోళనకు గురిచేస్తోంది. గత రెండు రోజులుగా పెట్రోల్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికంగా ఉన్న పెట్రోల్ బంకులు ఖాళీగా కనిపిస్తున్నాయి. బంకుల వద్దకు చేరుకున్న వాహనదారులు ఇంధనం లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు.

రోజువారీ పనుల కోసం వాహనాలపై ఆధారపడే ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు ఈ కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యవసర పనుల నిమిత్తం ప్రయాణించాల్సిన వారు సమీప మండలాలు, పట్టణాలకు వెళ్లి ఇంధనం నింపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో సమయం, ఖర్చు రెండూ పెరిగి ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇంధన కొరతపై ముందస్తు సమాచారం లేకపోవడంతో వాహనదారులు మరింత ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితిపై సంబంధిత చమురు సంస్థలు, అధికారులు తక్షణమే స్పందించి పెట్రోల్ సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్య మరింత తీవ్రం కాకముందే పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

పెట్రోల్ సరఫరా ఎప్పుడు సాధారణ స్థితికి వస్తుందో అన్న దానిపై స్పష్టత లేకపోవడం వాహనదారుల్లో ఆందోళనను మరింత పెంచుతోంది. అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## కలెక్టరేట్ లో సెంట్రల్ రికార్డ్ రూమ్ ప్రారంభం.

- జిల్లా కలెక్టర్ అంకిత్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్.20,**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంట్రల్ రికార్డ్ రూమ్'ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయ మునకు చెందిన పాత రికార్డులను ఒకే చోట భద్రపరచడం, రికార్డుల ప్రక్షాళన చేయడం, అలాగే డిజిటలైజేషన్ ద్వారా రికార్డులను సులభంగా గుర్తించి వినియోగించుకునేలా ఆధునిక సదుపాయాలను ఈ కేంద్రంలో ఏర్పాటు చేశారు.

ఈ సెంట్రల్ రికార్డ్ రూమ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అవసరమైన పత్రాలను వేగంగా అందుబాటులోకి తేవడం, పాత రికార్డుల భద్రతను నిర్ధారించడం మరియు డిజిటల్ విధానాల ద్వారా పారదర్శకతను పెంపొందించడం అని కలెక్టర్ తెలిపారు. రికార్డుల డిజిటలైజేషన్ వల్ల సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు, భవిష్యత్‌లో ఈ-ఆఫీస్ విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది దోహదపడుతుందని



తెలిపారు .

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ సూపర్డెంట్లు, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనం పై ప్రత్యేక దృష్టి.



**-- జిల్లా కలెక్టర్ అంకిత్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20,** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం టేకులపల్లి మండలం లోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వంట తయారీ ప్రక్రియను తనిఖీ చేసి, విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్యం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు .

ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్, అది ఎప్పుడు ఏర్పాటు చేశారో, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు వినియోగంలో లేదో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమస్య ఉండటంతో ప్లాంట్‌ను ఉపయోగించ లేకపోతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే త్రీఫేస్ కరెంట్ సమస్యను పరిష్కరించి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

అనంతరం టేకులపల్లి మండలం సంద్యా తండాలోని ఏకలవ్య పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సదుపాయాలు, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి రోజువారీ శుభ్రత నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని , పాఠశాలలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగు పరచాలని, సంబంధిత సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత పనులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేసి, నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.

స్టోర్ రూమ్‌లో ఉంచిన కూరగాయలను పరిశీలించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తాజా కూరగాయల ను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. కూరగాయలను నేలపై ఉంచడంపై వార్డెన్‌ను ప్రశ్నించి, వెంటనే ర్యాక్‌లు ఏర్పాటు చేసి శుభ్రంగా నిల్వ చేయాలని సూచించారు.

విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్ వీరభద్రం, ప్రిన్సిపల్ రవీంద్ర, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా ఇన్సూరెన్స్ క్లెయిమ్

- ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను చాటి చెప్పిన ఘటన
- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ స్పందనకు కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు



**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఏప్రిల్ 20 2026:** మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి కుటుంబానికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తాన్ని త్వరితగతిన అందజేశారు. కుటుంబానికి కీలకమైన ఈ ఆర్థిక సహాయాన్ని ఆయన భార్య పావని స్వీకరించారు.

నరేందర్ రెడ్డి మరణానంతరం కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బ్యాంక్ అధికారులు వెంటనే స్పందించి ఇన్సూరెన్స్ క్లెయిమ్ ప్రక్రియను వేగవంతం చేశారు. బ్యాంక్ మేనేజర్ కె.వి. ప్రశాంత్ రెడ్డి పర్యవేక్షణలో, అకౌంటెంట్ బి. ఉపేందర్ ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన పత్రాల పరిశీలన, ధృవీకరణ వంటి ప్రక్రియలను త్వరగా పూర్తి చేసి, కుటుంబానికి తక్షణ సాయం అందేలా చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్న కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు పి. సుమంత్, బి. రాధాకృష్ణ, సి.ఎస్.ఏ బి. తిరుమల, కృష్ణవేణి, ఓ.ఏ రామారావు తదితర బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. వారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, భవిష్యత్తులో బ్యాంక్ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలపై వివరాలు తెలియజేశారు.

ఈ ఆర్థిక సాయం అందిన సందర్భంగా నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు బ్యాంక్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. క్లిష్ట సమయంలో బ్యాంక్ వేగంగా స్పందించి సహాయం అందించడం తమకు ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.

అకౌంటెంట్ బి. ఉపేందర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భద్రత కోసం ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోవడం ఎంతో అవసరమని సూచించారు. అనుకోని పరిస్థితుల్లో ఇలాంటి పథకాలు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, జీవనోపాధిని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.

బ్యాంక్ అధికారులు కూడా ప్రజల్లో ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి సేవలు అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక భద్రతను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20,**సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 2026-27 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు బాలికలకు) కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 27 వ తారీఖు నుండి 21 మే 2026 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ నిర్వహించబడునని, ఆసక్తి కలిగిన పిల్లలు (బాలురు బాలికలు) 27 ఏప్రిల్ 2025, సోమవారం ప్రకాశం స్టేడియం నందు ప్రారంభం అయ్యే సమ్మర్ కోచింగ్ క్యాంప్ కి హాజరు అయి తమ పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ పత్రికా ప్రకటన లో భాగముగా తెలిపారు. ఈ క్రింద తెలిపిన సమయాలలో తేదీ: 27 ఏప్రిల్ 2026 నుండి 21 మే.2026 వరకు ఆయా వేదికలలో జరుగునని తెలియజేయ డమయినది. క్రమ సంఖ్య క్రీడ స్థలశీ ఉదయం సమయం సాయంత్రం సమయం అథ్లెటిక్స్ ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం 6.00 గం - 8.00గం5.30 గం - 7.00 గం,బాస్కెట్ బాల్ సిఈఆర్ క్లబ్, కొత్తగూడెం 6.00 గం - 8.00గం
5.30 గం - 7.00 గం,బాక్సింగ్/కరాటే ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం 6.00 గం - 8.00గం
5.30 గం - 7.00 గం,ఫుట్ బాల్ ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం 6.00 గం - 8.00గం
5.30 గం - 7.00 గం,వాలీబాల్ ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం 6.00 గం - 8.00గం
5.30 గం - 7.00 గం ,ప్రకాశం స్టేడియం, కొత్తగూడెశీ 6.00 గం - 8.00గం 5.30 గం - 7.00 గం,డ్రాయింగ్ సింగరేణి హై స్కూల్ , కొత్తగూడెం 7.00 గం - 8.30గం ( ఉదయం మాత్రమే) పైన తెలిపిన ఆటలలో ఆసక్తి గల ఉద్యోగుల పిల్లలు ఆయా వేదికలలో, పైన తెలిపిన తేదీలు సమయాలలో పాల్గొని, క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవలసినది గా కొరడమైనది.

# రోడ్డు విస్తరణ పూర్తి చేయాలి..

- బాధితులకు న్యాయం చేయాలి




వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో ఏడాది కాలంగా ఆగిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని, విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం పెబ్బేరు సుభాష్ చౌక్లో నిరహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వనపర్తి వెళ్లే దారిలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు డబుల్ బెడ్రూ లేదా ప్లాటు కేటాయించి రూ.5లక్షల నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. వనపర్తి వెళ్లే రోడ్డులో అసంపూర్తిగా ఉన్న రహదారి విస్తరణ పనులు వెంటనే షురూ చేయాలని, ముందుగా డ్రైనేజీ నిర్మింఇ రోడ్డు వేయాలని చెప్పారు. అదేవిధంగా రోడ్డుకు రెండు వైపులా 40 ఫీట్ల వేర రహదారి నిర్మాణం చేపట్టాలని ఎక్కడా కూడా ఎక్కువ, త్కువలు లేకుండా చూడాలని కోరారు. అంతేకాకుండా పెబ్బేరు సుభాష్ చౌక్, అంబేద్కర్ చౌక్ల వద్ద మహిళలకు, పురుషులకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ప్రదానంగా డిమాండు చేశారు. తమ డిమాండ్లు నెరవేరేంత వరకు రోజూ దీక్షలు కొనసాగుతామని వారు చెప్పారు. దీక్షకు ఎంఐఎం మండల అధ్యక్షుడు ఆఫ్రోజ్, బీఎస్పీ నేత ఏబీజే సత్యం సాగర్, సీపీఐ నేత పెద్ద ఖాజా, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్లు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వి. శ్రీధర్ రెడ్డివెంకట్రావ్ జీ, వెంకటేష్, హన్మంతు రెడ్డి, శ్యామ్లాల్, చాకలి రాముడు, సీతమ్మ, నరేందర్ జీ, మోహన్లాల్, నర్సింహ గౌడ్, శ్రీనాథ్, రఫీ, తదితరులు దీక్షలో కూర్చున్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే.

- రైతుకు మద్దతు ధర కల్పించడమే ప్రధాన లక్ష్యం.
- దళారుల ఉచ్చులో పడి రైతులు ఆర్థికంగా నష్టపోవద్దు.
- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.
- నాణ్యతా ప్రమాణాలు పాటించి గిట్టుబాటు ధర పొందాలి.
- రైతు సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తా.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి ప్రతినిధి,ఏప్రిల్ 20,**మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడమే ప్రధాన లక్ష్యమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలపరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎవరణలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు సరైన ధర కల్పించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో రెండు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. రైతులు తమ పంటను దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. నియోజకవర్గంలోని రైతుల ఇబ్బందులను గమనించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ కేంద్రాలను మంజూరు చేయించామని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా తూకం, నగదు చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గ రైతాంగానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తహసీల్దార్ శిరీష, ఆర్ఐ కృష్ణ, హరీష్, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మిపతి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, స్థానికులు రాంబాబు, లక్ష్మణ్, కళ్యాణి, పాషా, తహసీల్దార్, చింటూ, నూనావత్ గోవిందు, మిర్యాల రాము, ప్రసాద్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి.

- ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20,**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకం పై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.



ఈ వీడియో కాన్ఫరెన్స్‌ను ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, ఇతర జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ, కొత్తగూడెం పట్టణాల్లో మ్యాపింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బిఎల్ఓలు, సూపర్వైజర్ల సమన్వయంతో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, వారం రోజుల్లో గణనీయమైన పురోగతి సాధించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందజేస్తామని తెలిపారు .

ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డిఓ మధు, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి.



- ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20,**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌ను దమ్మపేట తాసిల్దార్ కార్యాలయం నుండి ఐటీడీఏ పీవో మరియు తాసిల్దారులు, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు.

# రైతు మహాసభలకు తరలిరండి.......!

- ఈనెల 23న జరిగే ప్రారంభ సభను విజయవంతం చేయాలిశ్రీ
- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,ఏప్రిల్ 20,**ఈనెల 23, 24, 25 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరగనున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల సందర్భంగా 23 వ తారీఖున జరిగే ప్రారంభ సభకు వేలాదిగా తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 11, 14 వార్డు కమిటీల ఆధ్వర్యంలో రైతు మహాసభల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటి సారిగా రైతు సంఘం రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు రైతు సంఘం అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు అశోక్ దావలె విజ్జు కృష్ణన్ తోపాటు ప్రధాన నాయకత్వం పాల్గొంటున్నారని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చిస్తారని అన్నారు. భవిష్యత్తులో రైతు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోయే పోరాటాలను రూపొందిస్తారని నర్సారెడ్డి స్పష్టం చేశారు. మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆల్ ఇండియా కిసాన్ మహాసభ నిర్ణయాత్మక పాత్ర పోషించిందని మహోత్ర ఉద్యమం తర్వాత జరిగే రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరగటం ప్రత్యేకమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని ఎన్నో ప్రత్యేకతలు కలిగిన ఈ మహాసభల విజయవంతని కై పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ సభ్యులు పుణ్యవతి గణపతి అమ్మ సావిత్రమ్మ స్వరూప శివకుమారి తడికల కుమారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీ విద్యార్థులకు (ట + వీ = జు X వా) లోనే నాణ్యమైన విద్య: న్యాయవాది మొహీద్ పటేల్.



**ఏప్రిల్ (20) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** మైనారిటీ విద్యార్థులకు తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ (టీ జీ ఎం ఆర్ ఈ ఐ ఎస్) పాఠశాలలు, కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ అన్నారు.

సోమవారం నారాయణఖేడ్‌లోని టీజీఎంఆర్ఈఐఎస్ బాలుర శాఖ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మొహీద్ పటేల్‌ను కలిసి (టీ జీ ఎం ఆర్ ఈ ఐ ఎస్) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య వ్యక్తి అభివృద్ధికి, సమాజ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మైనారిటీ విద్యార్థులు 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ కోర్సుల్లో (టీ జీ ఎం ఆర్ ఈ ఐ ఎస్) పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, వసతి, ఇతర సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను (టీ జీ ఎం ఆర్ ఈ ఐ ఎస్) లో చేర్పించాలని ఆయన కోరారు.